
ఉప వేదాలు

# బ్రహ్మ చర్యం



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వెబ్ సైట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. దీనిద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) సుందరయ్య విజ్ఞాన కేంద్రం వారి వెబ్ సైట్: http://sundarayya.org
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం వారి సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.


Website: www.freegurukul.org  Mobile App: Free Gurukul  email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul  Helpline: 9042020123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## సుందరయ్య విజ్ఞాన కేంద్రం వారి వెబ్ సైట్:

**http://sundarayya.org/**



# అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# బ్రహ్మచర్యము.

ఆరోగ్యసర్వస్వమున కనుబంధము.

ఇది

ఆయుర్వేదభూషణ, పండిత
పీటూరి వాసుదేవశాస్త్రి ఎ. యస్. ఏ. సి. గారిచే
వ్రాయబడినది

---

బ్రహ్మశ్రీ వేదపేరయ్యశాస్త్రిగారిచే
పరిశోధన చేయబడినది.

---

కాకినాడ

కమలాముద్రాక్షరశాలయందు

ముద్రింపబడినది

1919.

కాపీరైటు రిజస్టర్డు

వెల 0 6 0

## —కృతి—

అష్టకష్టములకోర్చి యవ్యాజప్రేమను కంటికి రెప్పవలె గాపాడినఁ గన్నతల్లి, ఋణమును దీర్పనెవరితరము ? ఏయమ్మ నన్నతిగారమునఁ బెంచి విద్యాబుద్ధులు సెప్పి పెద్దవానిగఁ జేసి సర్వదా నాశ్రేయస్సునుగోరి నన్నాశీర్వదించుచుండెనో, యట్టి నాప్రియమైక స్థానమ్ము, నాదైవతమునగు నాజనని, పద్మమాంబకు నీకృతిని భక్తిపూర్వకముగా నర్పించుచున్నాను

## పీఠిక.

అయ్యలారా ?

మన భారతదేశము, సకలైశ్వర్యములతో, బాటు నారోగ్యభాగ్యమునఁ గూడఁ గోలుపోయి, మితిమీరిన దురవస్థననుభవించుచున్నది. ఏవంకఁ జూచినను జనులనారోగ్యములచేఁ బీడింపబడుచు, చెప్పరాని సంకటముల ననుభవించుచున్నారు. క్రొత్తక్రొత్త రోగములు బయలుదేరుచున్నవి. వీని, నిదానపూర్వరూపలక్షణాదులు గూడఁ గనిపెట్టుట చాలకష్టతరముగానున్నది. ఆనారోగ్యమెల్లెడలను నలుముకొని శారీరక మానసిక బలముల బీల్చివేయుచున్నది. పూర్వమున దేశమెంత యారోగ్యభాగ్యయుక్తమై యుండెడిదో, యిప్పుడంత యనారోగ్యభాగ్యయుక్తమై యుండెను. ఒక కుటుంబమునకు భోజనాదికములకై సంవత్సరమునకెంత ఖర్చుయగుచున్నదో, వైద్యమునకై ప్రత్యేకముగ నంత ఖర్చుయగుచున్నది. ఏమంటివా శిశువు గాంచినను యోగ్యబలంబులు లేక, దినదిన, గండముగా బెరుగుచుండెనేగాని, కడుపునిండ బాలుద్రాగి కలకలలాడుచు నగవుల జిందునైన బిడ్డ కానబడుట లేదు. భార్యగర్భచిహ్నములను దాల్చిన నాటినుండియు బుట్టబోయెడు శిశువునకు, డబ్బాపాలు పసువా, పడవా, యను విచారమునకు బాల్పడవలసిన యవస్థయందున్నాము. కన్నబిడ్డకు, కడుపునిండ స్తన్యమిచ్చి పోషించెడు భాగ్యమునకు నోచుకొనలేదు. పాపము వారలేమి చేయుదురు, వాంఛ్రనావేశించియున్న యనారోగ్యదేవతయొక్క ప్రభావమట్లుండెను. స్తనములుండినగదా? స్తన్యమిచ్చుట స్త్రీల యనారోగ్యమిట్లుండెను. వీరువారననేల దేశమంతయు నష్టమైయుండెను. దానికి కారణము లేకపోలేదు. మనము మన శీతోష్ణస్థితుల ననుసరించి నడుచుటలేదు మన యారోగ్యమును గాపాడెడి యాచారములను విడచినారము ఆయుర్వేదమునందుఁ జెప్పఁబడిన రీతిని నాయుఃపాలనమొనరించుకొనలేదు. భిన్నదేశాచారములకలవాటుపడితిమి. అవి మనశీతోష్ణస్థితులకు భిన్నములై యీగతికిబాలుచేయుచున్నవి. కావున నార్యులారా! దేశమందలియీ కొన్నదిట్టిలోపమును దీర్పసమకట్టినచో రీతులకుఁ బూర్వమువలెనే యాయురారోగ్యములెట్లు లభవమునో యాపద్ధతుల నన్నిటిని ఆయుర్వేదమతానుసారముగా మా యారోగ్యసర్వస్వమునందు వ్రాయ సమకట్టియుండగా నారోగ్యభాగ్యమునకు మూలాధారమైన బ్రహ్మచర్యమును నీపొత్తము వ్రాసి

ప్రచురించినాను. నాయుష్యములునకు ప్రోత్సాహ మొనరించుచు మద్గురువర్యుండగు శ్రీయుత్ వైద్యరత్న, పండిత, డి. గోపాలాచార్యులుగారు పత్రికాముఖంబున నన్నాశీర్వదించుటచే నేనాపరికృతజ్ఞతతో జూచుకొంటిని. నామిత్రులగు, బ్రహ్మశ్రీ కాకిభట్ల బ్రహ్మయ్యశాస్త్రి వైద్యవర్య శేషగిరిరావు, అత్తిలి సిద్ధాంతి మున్నగువారు, నాకు సర్వవిధముల దోడుపడి ప్రోత్సాహము గలుగజేయుటచే నేనీమహత్తర కార్యమును బూనుకొంటిని. మరియు, కాకినాడ పట్టణ, ఆయుర్వేద విద్యాలయములో విద్యార్థినిగాచేరి, ఆయుర్వేదమును జదువుచు, సర్వదా యారోగ్యప్రియమగు ఆయుర్వేదమునకై పాటుపడుచున్న శ్రీమతి, సోదరి, మంచిరాజు శేషమ్మగారి మహోద్యమమునకు ధనసహాయ మొనరించి కాపాడుటంబట్టి నేనీమహోద్యమంబునకు బూనుకొనుటకు హేతువైనది. ఈయుద్ధారకులగు ధన్వంతరి యనుగ్రహమున నాయురారోగ్య భాగ్యములు గాంచి, వర్ధిల్లుదురు గాక యని ఆశీర్వదించుచున్నాను.

కావున దేశీయులారా ? మీయారోగ్యసర్వస్వముపై యభిమానముంచి సహాయులుగను పోషకులుగను రాజపోషకులుగను చందాదారులుగనుజేరి, యారోగ్య భాగ్యములగా పొందుకొందురుగాక యని వేడుచున్నాను.

ఇట్లు,

ఆయుర్వేదభూషణ, పండిత,

పి. వాసుదేవశాస్త్రి, ఏ॥ యమ్॥ వి॥ సి॥

కాకినాడ.

# బ్రహ్మచర్యము

ఆర్యులారా ?

సకలాంతర్యామియగు సర్వేశ్వరుని నిరుపమానమగు బ్రహ్మతేజము ప్రతిమానవుని యందును విలీనమై యుండుటచే మానవుడు మానుషకర్మల నాచరింప సమర్థుడగుచున్నాడు. అంతర్లీనుడైయున్న పరబ్రహ్మముయొక్క జ్ఞానము లేనిదే యట్టికర్మల నాచరింప సమర్థుడుకాడు. అట్టి జ్ఞానసంపాదనమొక్క బ్రహ్మచారికి దక్క నితరులకు సాధ్యము కాదు. బ్రహ్మచారి యనగా, బ్రహ్మణి, చరతీతి, బ్రహ్మచారిః అని యర్థము. పరబ్రహ్మయందు జరించువాడు, లేక పరబ్రహ్మను తెలిసికొన్నవాడు, అని స్పష్టార్థము. మఱియు గృహస్థాశ్రమమును స్వీకరించుదనుక, గురుకులవాసముజేసి సకలవిద్యలనభ్యసించుటగూడ బ్రహ్మచర్యమని చెప్పబడు. అస్ఖలితవీర్యుండై నియమమును బాలించుచు బ్రహ్మముయొక్క శక్తులనారాధించువాడే బ్రహ్మచారి యని పిలువంబడుచున్నాడు.—ఈబ్రహ్మచర్యము నాలుగువిధములుగా నున్నది. (1) ఐహికఫలంబులు గోరక కేవలమాముష్మిక ఫలాపేక్షితుండై జననప్రభృత్యా మరణాంతము బ్రహ్మోపాసనచేతనే కాలముగడపువాడు సదాబ్రహ్మచారి. ఇతనికి లౌకికకార్యములతో సంబంధములేదు. (2) ఆమరణాంతము పరిశుద్ధ బ్రహ్మచారిగానుండి యస్ఖలితవీర్యుండై లౌకికకార్యములయందు సంబంధమును గలుగజేసికొని యమానుషకృత్యముల నెఱపువాడు. (3) 25—లేక 44, వత్సరముల వయఃపరిమితంబగు కాలమున శాస్త్రాభ్యసన తత్పరుండై సకలవిద్యలను నేర్చి పిమ్మటవివాహమాడువాడు. (4) మూడవవిధి

ప్రకారము బ్రహ్మచర్యపాలన మొనరించి పిమ్మట వివాహమాడి కామార్థుడుగాక కేవలము పుత్రార్థుండై ఋతుకాలంబున భార్యతో విహరించువాడు. మొత్తమున నీనలుగురును బ్రహ్మచారి వర్గములో జేరినవారలే యగుదురు. ఇందులో మొదటివానికిదక్క దక్కినముమ్వురకును లోకములో సంబంధము గలదు. ఈముమ్వురిలో నేజాతివారిచేనైన నలంకరింపబడియున్న దేశమన్నివిధముల మహోన్నతినంది యప్రతిమానప్రతిభావిశేష శాలియై శత్రుజనులకభేద్యమై సకలసంపదలచే దూగాడుచుండును. అట్టిజాతిచే నలంకరింపబడని దేశము స్వాతంత్ర్యవిహీనమై పరులపాలనమునకు లోబడి యబలమై, సకల సంపదలను గోలుపోవును. కావున తననుగాని దేశమునుగాని యుద్ధరింపవలెనన్న బ్రహ్మచర్యమును బ్రతిష్ఠింపవలెను. ఈబ్రహ్మచర్య ప్రతిష్ఠాపనమునకు వీర్యసంరక్షణము ముఖ్యావశ్యకము.

మఱియు, నీవిశాల విశ్వమానవ ప్రపంచమున మానవులైహికాముష్మిక కార్యసంపాదనలకై జీవిత యాత్రను గడపునపుడు శారీరక మానసికబలములావశ్యకములై యున్నయవి. ఈరెండువిధములగు బలములును బ్రహ్మచర్యము వలననే లభ్యములగును. అక్కారణంబున లోకములో బ్రతిమానవునకును స్వజీవితమును సఫలత నొందించుకొఱకును, స్వమనోరథముల బల్లవింపజేయు కొఱకునుత్కృష్టమగు బ్రహ్మచర్యపాలనము సముచితమైయున్నది.—పరాత్పరుండును జగదేక కారణుండును నగునీశ్వరుని నిజవీర్యమే ప్రతిభూతమునందును నంతర్లీనమై వెలుగుచు సకలకార్యకరణదక్షతనుం బ్రపాదింపంజేసి స్వస్వరూపజ్ఞానమును గలుగజేయుటంబట్టి యద్దానిందెలిసికొనిన మానవుడు దానిని జ్ఞానచక్షువుచే లోనం బరిరంభనమొనరించుకొని కదలకుండం గాపాడుకొనుచు నద్భుతకార్యములం జేయుచుండుటయు, నట్టి పరిజ్ఞానములేని మానిసియెందులకును గొఱ



గానివాడై తనయందు లీనమైయున్న యీశ్వరతేజమును జాఱవిడిచి యేపనిచేయుటకును సమర్థుడు గాకుండుటయును లోకమునకు విదితమేగదా ? అట్టి వీర్యమే మనశరీరములయందు సారతరంబగు పదార్థము. అద్దియే మనశారీరక మానసిక బలముల వృద్ధినందించు ప్రధానవస్తువు, అనిర్వాచ్యమగునట్టి వీర్యమిరువది యైదు వత్సరముల వయస్సునందైనను శరీరమునుండి సుఖంబుగ స్రవింపబడదు. వృక్షములయందలి పరిపక్వదశకు వచ్చిన ఫలాదులు వానంతటనవియే సునాయాసముగ వృక్షముల కేయపాయము లేకుండజాఱునట్లు శరీరవృక్షమునందలి సారభూతంబగు వీర్యఫలము పరిపక్వమునకు వచ్చువఱకును గాపాడిన శరీరమునకేయపాయమును లేకుండ స్రవించును.

అట్లులు వీర్యము పక్వమునకు వచ్చువఱకును గాపాడుకొనుటకొఱకు బ్రహ్మచర్యముదక్క వేఱుసాధనములేదు. కావున బ్రహ్మచర్యాశ్రమంబున వ్రతనిష్ఠనూని చరించు మానిసికి వీర్యరక్షయును విద్యాప్రాప్తియును సంభవించుచున్నయవి. వీనియందు భక్తిపూర్వకమగు ధ్యానములేకయున్న బ్రహ్మచర్యమువలనం బ్రయోజనములేదు. అయ్యది యథార్థ బ్రహ్మచర్యమని చెప్పంబడదు. ఉభయవిధంబులగు శారీరక మానసికబలంబులు సంపూర్ణత నందనేఱవు.

వీర్యముకంటె సారతరంబగు పదార్థము మనశరీరములయందు వేఱొకటిలేదని తెల్పబడి యున్నదిగదా? మనము జీవననిర్వాహణము కొఱకుం బ్రతిదినమేయే పదార్థముల నుపయోగించు చున్నారమో యట్టిపదార్థముల సారముచేతనే మొదట రసముత్పన్నమగుచున్నది. అట్టియాహారజరసమువలన రక్తమును, రక్తమువలన మాంసమును మాంసమునుండి మేదస్సును, దానినుండి యస్థులును, వానినుండిమజ్జయు, దానినుండి సారతరంబగు వీర్యమును నుత్పన్నములగుచున్నవి.

కావున శరీరమునందలి సర్వధాతు సంజనితమగు సారభూత పదార్థమే, వీర్యమని స్పష్టమగుచున్నది. అట్టివీర్యము.

శ్లో॥ యథాపయసి సర్పిస్తుగూఢశ్చేక్షౌరసోయథా।
శరీరేషు తథాశుక్రం నృణాంవిద్యాద్భిషగ్వర॥

అనగా పాలయందు నేయియుఁ జెఱకురసమునందు బెల్లమును వ్యాపించి గూఢంబుగనుండుభంగి, మానవుల సర్వశరీరముల యందును శుక్రము వ్యాపించి గూఢంబుగ నుండునని యర్థము.—శరీరమునందెచ్చటెచ్చట నాపాదమస్తకమస్థి, మజ్జా, మేదః, ప్రభృతులు వర్తిల్లియుండునో, యాయాస్థలములందంతటను, సర్వధాత్వంతః ప్రవిష్టమై వీర్యముండును, అంతియెకాని యదియొకానొకప్పుడు గూడ నొకేస్థానమున నుండునదికాదు. మనశరీరమునందలి యేయంగమునకైనఁ బతనము సంభవమయ్యెనేని, ఆయంగమొక్కటి మాత్రమే, హానిఁజెందుచున్నది.

పతనముఁజెందిన యవయవమాయంగముతో మాత్రమే సంబంధము గలదగుటచే నట్లగుచున్నది. ఇట్టులే, సర్వాంగ సంబద్ధమగు వీర్యనిస్సరణమువలన సర్వాంగమును పీడనందుచున్నది. ఇందు సంశయమేమియును లేదు. శరీరమునకత్యావశ్యకమగు వీర్యమును స్రవింప[illegible]నెడల సర్వాంగములు దుర్బలములై హానిజెందుటతథ్యము. విధ్యుక్తధర్మముల ననుసరింపక, వీర్యరక్షణమునందేమరియున్ననుమార్గత్వమును వీడకయున్నను నాత్మశక్తి వినాశంబగును.

వీర్యము శరీరములయందిరువది యైదు వత్సరముల వయస్సువఱకును వృద్ధినందెడు నవస్థయందే యుండును, అటనుండి నలుబదిసంవత్సరముల వయఃపరిమితివరకును బరిపక్వమునంది దృఢతరంబైవిరాజిల్లును. ఇట్లాత్మలాభార్థము వృద్ధిఁజేయబడి, పరిపక్వమై దృఢ



తరంబైయున్న వీర్యము, నిద్ర మొదలగువాని సంసేవనంబున బైటకు స్రవించుటయు, నద్దానివలనశరీరబలాదిసంపదలకేహానియు లేకుండుటయు నెల్లఱకును దెలిసిన సిద్ధాంతవిషయమేకదా? దీనింబట్టి మహత్తరంబగు బ్రహ్మచర్యముయొక్క యావశ్యకత నలువది వత్సరముల వయస్సువఱకునేకోరబడుచున్నది. అనంతరము గృహస్థాశ్రమ ప్రవేశంబునకుఁ బ్రశస్తమై యున్నది. తావత్పర్యంతమును నియమానుసారులమై నిలచి బ్రహ్మచర్యమును నెఱపునమేని శరీరమును దృఢతరంబుగా నొనరించును, బుద్ధికి వికాసమునిచ్చును. అసదృశంబగు బలమును బ్రసాదించును.—మఱియు సారతరంబగు నిట్టివీర్యము సర్వావయవములయందును వ్యాపించి, శరీరమును నధిష్ఠించుచున్నది. ఎప్పుడిట్టి సారభూతంబగు వీర్యము శరీరమునుండి స్ఖలనమునుజెందదో యప్పుడత్యధికమగు వీర్యము మనశరీరములయందు వ్యాప్తినందుచున్నయది. అట్లగుచో మనశరీరము దృఢతరంబై పుష్టినిజెంది బలశాలియై సారతరంబగుచు నొప్పారును. ప్రాచీనవిద్వద్వర్యులును, ఆధునికపండిత మహాశయులును, వీర్యముకంటె దృఢతరంబగు వ్యతిరిక్తపదార్థము వేఱొకటి లేదని నిర్ణయము చేసియుండిరి. అట్టియుత్తమశక్తిప్రసాదినియగు వీర్యము నలువది వత్సరములవఱకును బరిరక్షణంబొనర్చి సుఖార్థియై పిమ్మట గృహస్థాశ్రమంబున బ్రవేశించెనేని సాంసారికవ్యవహారములయందు సఫలతనుగాంచి జయమొందుటకెట్టి దృఢతరాంగసౌష్టవ సంపత్తి యావశ్యకమో, యెట్టి యింద్రియసంపదయవసరమో, యదంతయును లభ్యమై యుండును. మఱియు మననశక్తి ప్రస్ఫుటమై యుండును. ఈమొదలగు సర్వసంపదలును, పైనఁదెలుపబడిన వయఃపరిమితంబు బ్రహ్మచర్యము నధిష్ఠించు వారలకు సులభసాధ్యములని ఘంటాపథముగా వక్కాణించు చున్నాను. వానికి

లౌకిక కార్యములన్నియు ననాయాసముగ సిద్ధించును. శరీరమప్రతిహతప్రకాశమానంబై వెలుంగును. బుద్ధి మననాదులయందుఁ బ్రస్ఫురితమైయుండును. ప్రతిభ, నవనవోన్మేష శాలినియై యప్రతిమానమై వెలుంగును. వేయేల, తనువున దృఢిమయు వాక్కులశుద్ధియు, నేత్రముల నోజోజ్యోతులును, ముఖమండలమునఁ బ్రస్ఫూర్తిభావమును, విచారమున సహజగభీరతయు, కర్తవ్యకార్యముల యందు దక్షతయు, మనస్సునకనిర్వాచ్యమగు నుత్సాహానందములును, సంతతమలవడియుండును. ఇట్టి ప్రభావము యథార్థబ్రహ్మచారికి దక్క నితరులకు లభ్యముకాదు. మనుష్యజీవితమునందు సుఖజీవనపదవిట్టి బ్రహ్మణ్యునకు దక్క నితరులకెట్లు లభ్యమయ్యెడిని? అమ్మహాత్ముని మనోరథములు కేవలము మనస్సునందె యంతర్హితములై రిక్తములు కాక శీఘ్రముగా సఫలత్వము నందుచుండును. అట్టి యుత్తమబ్రహ్మచారి యొక్కడే యాధివ్యాధి రహితుండై దీర్ఘాయువు నందుచున్నాడు. ఇది, అత్యుత్తమంబగు మొదటి బ్రహ్మచర్యము.

ఇక, రెండవది ఇరువదియైదువత్సరముల వయఃపరిమితంబగుబ్రహ్మచర్యము. ప్రాచీనకాలమునందు కూడ నీబ్రహ్మచర్యము సర్వసాధారణముగా నుండెడిది. 25 వత్సరములు వచ్చుదనుక బ్రహ్మచర్యాశ్రితనిష్ఠనాచరించి, 32 వత్సరముల వఱకును వీర్యమును, బలపఱుచుకొని యనంతరము గృహస్థాశ్రమంబున బ్రవేశించుట మంచిదని కొందఱువిద్వద్వర్యుల మతము. వీర్యముబాగుగా బుష్టిజెందని యెడల గృహస్థాశ్రమంబున బ్రవేశించెనేని విస్తారమగు హానికలుగకమానదు. ఇది చలనము లేని సిద్ధాంతము. సర్వజన సమాచరణ సాధ్యంబగు బ్రహ్మచర్యమిది యొక్కటియే? 25 వత్సరములకు లోబడిన వయస్సునందు గృహస్థాశ్రమంబున బ్రవేశించెనేని విస్తారమగు హాని కలుగకమానదు. అథమమీవయః పరిమితికి లోబడిన కాల



మున వీర్యస్ఖలనమయ్యెనేనిఁ జెప్పరాని చెఱుపుకలుగుచున్నది. ఎట్లనిన, 25 వత్సరములవరకును వీర్యము వృద్ధినందెడి యవస్థ యందే యుండును. అట్టి వృద్ధ్యవస్థయందు వీర్యస్ఖలిత్యమగుచో వృద్ధికిఁ బెద్ద యాటంకముగలిగి జీవనమునకు మరువరాని నష్టమును గలుగజేయును కావున నధమ మిరువదియైదు వత్సరములకుఁ దక్కువకాకుండ విధ్యుక్తముగ బ్రహ్మచర్యమును సేవించుట మనుష్యమాత్రునకుఁ బ్రధాన కర్తవ్యమై యున్నది. పూర్వమిది సర్వజనసమాచరితమై యుండెను. మఱియుఁ జాలమంది భారతీయులు నలువదివత్సరముల వయఃపరిమితంబగు బ్రహ్మచర్యమునే యారాధించుచుండెడివారలు. కొందఱామరణాంతము బ్రహ్మచర్యమునే యారాధించుచు సుగమముగ బ్రహ్మపదవి నందుచుండెడివారు. ఇట్టిబ్రహ్మచర్యమెంతకాలము భారతపురుషులచే నాచరింపబడుచుండెనో, యంతవఱకును ననిర్వాచ్యమగు వీరత్వము వారలనాశ్రయించుకొని యుండెను. లౌకికకార్యములు వారలకు సహజసాధ్యములై యొకవిధమగు నూత్నవికాసమలవడియుండెడిది. వారలబుద్ధి నవనవోన్మేషశాలినియై భూమండలమును చకచకాయమానంబుగ నొనరించెను. వాక్పతియగు బ్రహ్మయే వారిజ్ఞానవిజ్ఞానమహిమచే దిరస్కృతుండగుచుండెడువాడు. ఇందాశ్చర్యమేమియును లేదు. ప్రాచీనులు తత్కాలమున నెట్టియమానుష కర్మలనాచరించుచుండిరో వానిఁజెవులార వినెనేని నీమనుజలోకము విస్మయ స్తిమితమాననమై యధరోష్ఠమున ననామికాంగుష్ఠమును జేర్చకుండునా? వర్తమానమున మనము మనభారతదేశమునఁ జూచుచున్న లోకపరిస్థితి సంతృప్తికరముగాలేదు. ఒక్కమారు సింహావలోకనంబునుజేసి మీదృష్టులఁ బ్రాచీనులపై బఱపిచూడుడు?

అసహాయుండయ్యును రఘుకులతిలకుండగు రామచంద్రుండు, పదునాలుగు వత్సరము లెడతెఱపిలేకుండ లోకకంటకులగు రాక్షసు

లను నిర్మూలన మొనరించెను. అప్రతిహత ప్రతిభావి రాజమానుండ
గు శ్రీరామచంద్రుని వీర్యమును దలంచి యెవరంజలి యొనర్పకుండు
రు ? ఎవఁడు శ్రద్ధాన్వితుఁడు కాకుండును. ఏకాకియగు పరశురాముండి
రువది యొక్క పర్యాయములు భూమిని నిక్షత్రియనుగా నొనరించె
నని విన్నప్పుడాధునిక భారతవీరులలో మహాబలవంతులును గూడ న
నుమానింపక యుందురా ? ఇతరుల సహాయమును నపేక్షింపకయే,
హనుమంతుండనాయాసంబుగ సంద్రంబును దాటి యసంఖ్యాకులగు
రాక్షసులచే నలంకరింపబడి యున్న లంకాపట్టణమును చూచుచుండ
గనే భస్మీభూతముచేసెను. పరాక్రమోపేతులయ్యును రాక్షసులు హ
నుమద్వీర్యమును నెదుర్కొన జాలరైరి. భారతీయులారా ? బ్రహ్మ
చర్యప్రతిష్ఠకు నీనిదర్శన మొక్కటి చాలదా ? పాండవమధ్యముండ
గు భీముఁడేనుంగులను బట్టి యెత్తిగిరగిరఁద్రిప్పి విసరి యాకసంబునఁ
దిరుగునటులఁ జేసెను. అఖండబ్రహ్మచారియైన యాభీష్ముని వీర్యము
ను దలంచితిమేని శరీరముప్పొంగకమానదు. అతిభయంకర వీర్యుండ
గు పరశురాముని నాజిబోరిగెలువ నేఱికిసాధ్యమయ్యెడిని ? భారతయు
ద్ధమున సాక్షాద్భగవంతుండనికొనియాడబడిన శ్రీకృష్ణునిచే సహితమె
దుటనిలిచి తేఱు నడపలేక గినిసిచక్రముఁబట్ట జేసిన భీష్మవీర్యమునుగ్గ
డింపక నుండగలమా ? దీనికంతకునుఁ గారణమాతని బ్రహ్మచర్యమ
హిమ తప్పవేఱొండుకలదా ? మహావీర్యుండగు నాయర్జునుండసంఖ్యా
కులగు మహారథులనుసేనానివహంబును, యుద్ధమున కాహ్వానముఁజేసి
జయంబుగాంచెను. ఒంటివాఁడును, బాలకుండును నగు నభిమన్యుఁడు
సకల కౌరవవీర పరిరక్షితంబై దుర్భేద్యమై యున్న పద్మవ్యూహంబును
దుర్నిరీక్ష్యవీర్యుండై భేదించెను. అస్ఖలిత బ్రహ్మచారియగు నాయశ్వ
త్థామ వీర్యమనిర్వార్యము గదా ? ఇట్లు బ్రహ్మచర్యము యొక్క మ
హిమను జెప్పఁదలచుకొన్నచో నసంఖ్యేయములగు నుదాహరణంబు



లచే వేలకొలందిఁ బుటలనింపవచ్చును. వేయేల" మహర్షులయాయువు
వేయివత్సరముల పరిమితి గలిగియుండెడిది. నిర్వీర్యులగు భారతీయుల
కివి యున్మత్తప్రలాపముగాఁ దోఁచుచున్నవి. అక్కారణంబున దీనిపయి
వారలుపేక్ష వహించియున్నారు. బ్రహ్మచర్యమహిమ నెఱుంగలేని
మూఢులకు బ్రలాపములువలెఁ దోఁచక వేఱువిధముగా దోఁచునా ?
వేలకొలంది సంవత్సరముల నుండి బ్రహ్మచర్య సంసేవనమునుఁ బరి
త్యజించుటచేఁ దదాశ్రయఫలితమగు దుర్బలతాప్రసారము మనపయిఁ
బ్రసరించి వీర్యవంతుల యసాధారణములైన నాయాకర్మల స్వబుద్ధి
యందు నిలుపుకొన నేఱకనట్టి కువాదములకు సాహసించుచున్నాము.
దానంజేసి యశ్రద్ధ మనకర్తవ్యమును మఱుగుపఱచి యట్టివీరత్వము
నుఁదెలియకుండ జేయుచున్నది. ఇప్పుడు మనమెట్టి యాహారసంపదఁ
గలిగియుంటిమో యప్పటి మనపూర్వులు కూడ నట్టి యాహారసంద
యేగలిగి యుండిరి. ఇప్పుడు మనమేదేశీయవాత జలంబులచే వృద్ధినం
దుచున్నారమో, వారలు కూడ నాదేశవాతజలంబులుచేతనే వృద్ధిగాం
చిరి. ఇట్టిస్థితిలో నప్పటివారట్లుండుటకును, నిప్పటివారలిట్లుండుటకు
ను గారణమేమి ? వారియలౌకిక వీరత్వమునకు, మనదీనదశకునుమూ
లమేమి? బ్రహ్మచర్యసంసేవనంబును, బ్రహ్మచర్య సేవారాహిత్యము
ను గ్రమంబుగ రెంటికినిఁ బ్రధాన హేతువులు. నలువది సంవత్సరము
లత్యంత శ్రద్ధాన్వితమగు వారి బ్రహ్మచర్య సంసేవన మెక్కడ ? పం
డ్రెండు లేకఁ బదమూఁడు వత్సరముల వయస్సునఁ బాణిగ్రహణమొ
నరించుకొను మనమెక్కడ ? ఈరెంటికిని నేనుంగునకును దోమకును
నున్నంత యంతరువున్నది.

ఆర్యులారా ? ప్రాచీనార్యుల మహిమాన్వితములగు నట్టి కథ
లయందు మీకు విశ్వాసములేనిచో, వారి వీరత్వమునకుఁ గారణమే
మిచెప్పెదరు ? బ్రహ్మచర్యమే ? యిందుకు ముఖ్యకారణమని చెప్ప

కఁదప్పను. ఆధునిక దేశపిరులు కూడ వీరత్వకారణము బ్రహ్మచర్యమే యని నొక్కి చెప్పుచున్నారు. ఏద్దాని ప్రసాదంబున మానవుఁడు సింహసదృశబలుండగు చున్నాఁడో యట్టి బ్రహ్మచర్య మహిమను కొనియాడుట కీమనుష్యమాత్రునకు శక్యము కాదు. మనమెప్పుడు వీర్యరక్షణ మొనరించుకొనుచు దృఢమనస్కులమై యిరువదియైదువత్సరములు, గడపెదమో, యప్పటి మనశ్రీమయుఁ దద్బలంబును, నావీర్యమును వర్ణించుటకు వాగ్దేవికూడ సమర్థురాలు కాకయుండును. ఏ మానవుఁడు వర్తమానంబునఁ గూడ, పూర్వనిదర్శనముల యందభిమతము గలిగి యట్లగుటకుఁ బ్రయత్నించునో, వాఁడు తప్పక సమర్థుఁడు కాఁగలఁడని మనస్సాక్షిగాఁ జెప్పుచున్నాను. అట్టి యమూల్యమగు వీర్యమును వ్యర్థముగాఁ బోగొట్టుకొను చున్నారము. మన జీవితంబుల దుఃఖాంబుధిని ముంచి వేయు చున్నారము. ఆహా! యెంతకష్టమెంతకష్టము ?——————మనస్సు మనశరీరమనెడి నగరమున కధిపతి. వీర్యము దానిశక్తి, అమ్మహానగరంబున మనఃపాలితములై, యింద్రియములును, శరీరమును, ప్రజారూపంబున నివశించియుండెను. దుఃఖకార్యాసక్తిం దనరారు దుర్బుద్ధియు, నిర్బలతాదులును, శరీరనగరసంపత్తినిహరించెడి మ్రుచ్చులు, విషయాశక్తి, వేశ్యారూపంబున దుఃఖము మొదలు గాఁగల శత్రురూపులగు మ్రుచ్చులకత్యంత సహాయముఁ జేయుచుండును. ఇది రాజైన మనస్సును మోహమెట్టి కృతార్థమై రాజుయొక్క శక్తిని (వీర్యమును) హరించుచున్నయది. పిమ్మట రాజుశక్తిహీనుఁడగు చున్నాఁడు. రాజు క్షీణశక్తుండగుటచే దుర్మార్గులగు దుఃఖనైర్బల్యాదులు ప్రబలములై రాజుందిరస్కరించి, యమానుషపౌరుషశాలియగు శరీరనగరాశ్రియశోభను, హరించుచున్నవి. శరీరనగరనివాసులగు యింద్రియ శరీరాదులు, పీడింపబడుచున్నవి. పండువెన్నెలవలెఁ బరమానందమునుఁ గూర్చెడి శ్రేయస్సాధన మగునో జస్సు



మలిన పరుపఁబడుచున్నది. శత్రురూపులగు దుఃఖాదులచేఁ బీడపెట్టబడినఁ బ్రజారూపులగు యింద్రియములు స్వధర్మమును సంపూర్ణముగఁ బాలించుకొనుటకు సమర్థతలేనివగుచున్నవి. ఎట్లందురేని, చేతులు స్వకర్మయందసమర్థము లగుచున్నవి. పాదములు చలించుటకు శక్తములు కాకుండెడిని. శ్రోత్రములకు శ్రవణశక్తి శూన్యమగు నేత్రములయందు దర్శనశక్తి లోపించును. మనస్సు నిర్బలత్వము నాశ్రయించుచున్నయది. బుద్ధివకావకలై శిథిలమగుచున్నది. కార్యములయందసమర్థత గోచరించెడిని. సుఖము శూన్యమగు చున్నది. జగంబునుమోహింపఁ జేయు సౌందర్యము చూచుట కప్రియ మగుచున్నది. అయ్యో? రమణీయ విభవసమాశ్రయంబగు నగరమంతయును నష్టభ్రష్టమై శ్మశానభూమిసంపద నాశ్రయించు చున్నది. ఇంకఁ బేరునకు మాత్రము నిలిచియున్నఁ బదార్థమేదియైన నున్నయడల శీఘ్రగామియై పంచభూతములలో విలీనమగుచున్నది.——————మనశరీరములయందే మహాశక్తిప్రధాన భూతంబగుచు నిబిడీకృతంబై వెలుగుచున్నదో? దేనియొక్క యనుగ్రహము వలన హస్తములు స్వకర్మలయందు సమర్థములగు చున్నవో? పాదములు చలించుటయుఁ జెవులు వినుటయును సంభవమగుచున్నదో? నేత్రములు చూచుచున్నయవో? యామహాశక్తి స్వావలంబకమైనది కాదు. అది వీర్యముయొక్క మహాశక్తి. అద్దియే? యిట్టి కర్మలకు సాధనభూతమగు చున్నది. కనుకనే? అమ్మహాశక్తి సంపదగలపురుషుఁడు, వీర్యవంతుఁడు, శక్తిమంతుఁడు, అనికొని యాడబడుచున్నాఁడు. అత్యంతసన్నిహిత మగుటంజేసి వీర్యమొక్కటియే, శక్తిపదమును భజింపుచున్నది. శక్తివీర్యముల రెంటికిని, యవినాభావ సంబంధము గలదు. ఎవఁడెంతవఱకువీర్యశాలి యనుపించుకొనునో? వాఁడంతవఱకును శక్తిమంతుఁడనుపించుకొనుచున్నాఁడు. ఎవనిశరీరమున వీర్యముండదో? వాఁడెన్నటికిని శక్తి

మంతుఁడు కానేరఁడు. కావుననే? నపుంసకుని యందిట్టి శక్తిసామర్థ్యము
లు వినియుండలేదు. శక్తిమంతమగు కార్యమెన్నఁడును వానిచే జేయ
బడియుండలేదు. వీర్యప్రసాదితమగు విషయాశక్తి కార్యమతనిచే నెన్న
ఁడును నివర్తింపఁబడి యుండలేదు.

ఆర్యులారా? యథార్థమును విచారింపుఁడు? ఈమహాసంసార
మునం దెవ రెవరిచే శక్తిసాధ్యములగు కార్యములాచరింపఁబడినవో? ఎ
వరు దురవగాహములగు మహాశాస్త్రముల రచించిరో? యుద్ధముల
యం దెవరాసక్తి గలిగియుండిరో? ఎవరమానుషకర్మల నాచరించి
స్వర్గపురీవిభవంబులఁ బాల్గొనుచుండిరో? ఎవరియలౌకిక వైభవశాలిని
యగు వృత్తాంతసమితిని, శ్రోత్రపుటంబులఁ దనివిదీరఁ బానమొనరిం
చి చిత్తము చకితచకితమై క్షణస్థిమిత మగుచున్నదో? యదియంతయు
ను వారల బ్రహ్మచర్యము యొక్క మాహాత్మ్యమే గదా? వాండ్రచే
సాధింపఁబడిన యసాధారణ కర్మలన్నియు బ్రహ్మచర్యప్రసాదితములే
గదా? బలవంతుఁడగు శత్రువును జయించుటకు బ్రహ్మచర్యము బ్ర
హ్మాస్త్రమువంటిది. మానవులకు దురవగాహములగు శాస్త్రములయొ
క్క రహస్యములను దెలిసికొనుటకును విద్వద్వర్యుల వాదముల నో
డించుటకును బ్రహ్మచర్యమే, ముఖ్యావలంబనము.

ఇటుదిలకింపుఁడు, అర్జునుఁడు పండ్రెండు వత్సరములు వనవాస
మొనరించి బ్రహ్మచర్యమును వహింపకున్న మహాబలుఁడగు కర్ణునె
ట్లుజయింపగలిగెడిని. శ్రీరామసోదరుఁడగు లక్ష్మణుండు పదునాల్గు
వత్సరములు బ్రహ్మచర్యావలంబనము గలుగక యుండెనేని మేఘనా
దుడనాబరగు యింద్రజిత్తును సమరంబునజయింపగలుగునెట్లు. శివా
జీరాజేంద్రునిచే యుద్ధమునఁబ్రసిద్ధయవనులను జయింపఁజేసినది, బ్రహ్మ
చర్యమాహాత్మ్యమేగదా ? ఆహా? ప్రాతస్మరణీయుఁడు, అప్రతిహతబుద్ధి
సంపదచే దనరారువాఁడు, మర్శ్నిరీత్స. పరిభావ్యుండు, శమదమాదిగుణవిరాజి



తుండు, నిగమాంతవేది, జగదేకకారణవస్తుపరిజ్ఞాని, భారతోద్ధారకు
ఁడు, శ్రీశంకరాచార్యస్వామి ? బ్రహ్మచర్యమహిమంబుననేగదా ?య
ద్వైతపరబ్రహ్మమును స్థాపించి వైదికధర్మంబుల బ్రతిష్ఠింపఁగలిగెను.
ఉడిపియందు శత్రువులచే బాధింపఁబడి, శృంఖలాబద్ధుండైన మధ్వా
చార్యులు, శృంఖలంబులఁ ద్రెత్తినియలుగఁజేసినది, బ్రహ్మచర్యమాహా
త్మ్యమేగదా ? శ్రీశుకునిఁ దలంపుఁడు, ఋష్యశృంగుని దిలకింపుఁడు. ఆ
ప్రహ్లాదుఁడా నారదుఁడా పరాశరమహర్షియు లోకమునకాదర్శకపురుషు
లుగదా ?* వారల బ్రహ్మచర్యమహిమ గణనాతీతము. వేయునుఁడ లే
ల? లోకములో వీర్యరక్షణముచే దృఢత్వమును స్థిరత్వమును నంద
నివస్తువెద్దిగలదు ? బ్రహ్మచారియొక్క యస్థులుకూడ దృఢతరంబు
లై వజ్రమునకు కూడ నభేద్యములై యుండును. నిసితకరవాల ధార
కూడ వానిమాంసచ్ఛేదనమును జేయలేదు. ఇట్టి యుదాహరణంబులె
న్నియో యితిహాసపురాణాదుల యందు బహుస్థలంబులగానవయ్యెడి
ని. ఎవ్వఁడు బ్రహ్మచర్య తపోయుతుండయి సిద్ధినందునో వానిశరీర
మున శస్త్రము ప్రవేశింప నేరదు. బలవంతుఁడగు యువకుని శరీరము
న బలహీనునిచేఁ బ్రయోగింపబడిన శస్త్రమెట్లు ప్రహారణముఁ జేయ
లేదో? యట్టులే బ్రహ్మచర్య మాహాత్మ్యమున దృఢంబైన శరీరము
నఁ బ్రయోగింపఁ బడిన శస్త్రము ప్రహారణమును జేయనేరదు. బ్ర
హ్మచారులూర్ధ్వరేతస్కులగుటంచేసి వారలశరీరము సామాన్యశస్త్ర
ములచేఁగొట్టబడదు. ఇది యందరెఱింగిన విషయమే ? బలహీనుఁడు
పగలంతయుఁ బాటుపడినగాని భేదింపలేని మ్రానును బలవంతుఁడొ
క్కనిమిషములోఁ జీల్చుచున్నాఁడు. మ్రానొక్కటియే యైనను, యు
భయులశక్తులును వేఱువేఱుగా నున్నవి. బ్రహ్మచర్యమహిమంబున
బలవంతుఁడు తన్నితరులు జయింపలేకుండునటుల తనశరీరమును దృఢ
తరంబుగా నొనరించుకొనుచున్నాఁడు. వృత్రాసురుడఖండబ్రహ్మచర్య

మహిమాన్వితుండగుటచే నమానుమశక్తివాని నాశ్రయించి మహాశ
స్త్రములు కూడ వానినెంప సమర్థములు కాకపోయెను. అక్కార
ణంబున దేవేంద్రుడు కొంతకాలము ప్రత్యేకముగ బ్రహ్మచర్యమును
వహించినగాని వాని నెంపలేకపోయెను. ఇది యొకయద్భుతచరిత్రము.
ఆయుభయుల బ్రహ్మచర్యమునుఁ బరికింపుడు. ఒకని శరీరములో
హాకర్కశంబగుచో, వేఱొకని శరీరమును, యస్థులును గూడ వజ్రము
కన్న కఠినములు. ఇట్టిచో వృత్రాసురుడెట్లు జయింపఁబడును? అతని
శక్తికి మించినశక్తిని సంపాదించినగాని జయింపఁబడడు. అట్టిశక్తి బ్ర
హ్మచర్యమువలన గాని పొందబడదు. కనుకనీదేవేంద్రుడు బ్రహ్మచ
ర్యము నారాధించి వృత్రాసురుని వధించెను. ప్రాచీనులిట్టి బ్రహ్మ
చర్యమహిమాన్వితులు కావుననే యొక్కొక్కనిచేతనే దిక్కులన్ని
యు జయింపబడుచుండెను. ఈవిషయంబునఁ బురుషులేగాక స్త్రీలు
కూడ ననేకాద్భుత కార్యములఁజేసి యుండిరి. దశరథుని రథచక్రము
నుండి శీలయూడి నేలబడినప్పుడు కైకేయి తనవ్రేలిని శీలగానమర్చి
దశరథునకు జయమును చేకూర్చెను. ఈకథ నందఱెఱింగియే యుందు
రు. ఆమెవీరత్వమును దలంచిన దక్షిణకరాంగుళినాసాగ్రమునఁ జేరక
యుండునా?

ప్రాచీనేతిహాసంబుల నింకఁ జాలించి వర్తమానమునకు వత్త
ము. ఇప్పుడు మనమెవరి యేలుబడికిలో బడి యేరిప్రజలమై యు
న్నామో, వారి సామ్రాజ్యమున సూర్యుడస్తమించుట లేదనువా
క్యమును వినినప్పుడమ్మహనీయుల బుద్ధివైభవము లోకములకాశ్చర్య
ముఁ గొలుపకమానదు. వారల కళాకౌశల్యమీ ప్రాణిలోకమును
మోహపెట్టుచున్నయది. వారల చాతుర్యము నేత్రములకు మిరుమి
ట్లుగొలుపుచున్నది. వారల సంతోషము వర్ణనాతీతము. వారలరా
చకీయవిజ్ఞానము, వారల యచింత్యాద్భుతపాలనా చమత్కృతి, ఆశ



క్తి, యాసిపుణత, యాగభీరత, యాచలమా ధైర్యమా సాహసమ
బ్బా; వర్ణింప నేరితరము? ఇట్టివైభవము వారలకెక్కడినుండి వ
చ్చినది? అట్టి యుత్సాహాదిగుణంబులు వారల నెట్లాశ్రయించెను?
దీనికిఁగారణమేమియో, మీమనంబుల నెప్పుడైన తలంచితిరా? కొం
దరు జ్ఞానమూఢులు తమ కపటోపదేశంబులచే వారల వైభవమునిట్లు
సమర్థించుచున్నారు———యూరపు దేశీయులు విలువగల పలు
విధములగు సుందరవస్త్రముల ధరించెదరు. బల్లలపైన శుభ్రవస్త్ర
ములబఱచి యందు భోజనపదార్థముల నుంచి చేతితోముట్టక గత్తు
లతో బొడుచుకొని భుజింతురు. చచ్చినవారికి శ్రాద్ధములఁబెట్టరు.
విధవావివాహంబులఁ జేసికొందురు. విగ్రహారాధన మన్నమాటయే,
వారలు వినరు, ఈమొదలగుగుణసంపత్తి వారలకుండబట్టి యట్టివైభ
వములను గాంచగలిగిరి అని" ఆర్యులారా? భారతోద్ధారకులలో నొక
తెగవారు పలుకువాక్యములివి. ఆహా? యేమివిచిత్రము. ఈనిబంధన
లా? వారిమహోన్నతికిఁ గారణములు? వీనివలననా? వారలకీ మ
హోన్నతి ప్రాప్తమైనది? కాదు,, కాదు,, ముమ్మాటికిని కాదు,,
దానితత్వమును మనము గనిపెట్టలేకున్నాము. మనము కేవలము బా
హ్యమునే యనుసరించు చున్నారము. వారలసంపద తన్మూలమేయ
గుచో దానికిఁ దగినఫలమునే బొందవలయునుగాని యన్యఫలంబును
బొంద నేరరు. మహర్షికార్యముల ననుసరించినగాని మహర్షియగు
టెట్లు? రాచకీయరణంబుల విజయముగాంచుటచే, నీవైభవము సం
ప్రాప్తమైనదనుకొనుట వట్టికల్ల. వారలమహోన్నతికి గొన్ని యితర
గుణంబులు సహకారములయ్యెను, యన్నిటికంటెను వారలబ్రహ్మచ
ర్యమే; ముఖ్యగుణంబని నొక్కివక్కాణించు చున్నాను. వారలిరువ
దిమైదు వత్సరములు వచ్చువఱకును వివాహమును జేసికొనరు. అం
తవరకును వారలు బ్రహ్మచర్యమును పాలించుచున్నారు. ఇదియం

దరిజేరంగినదియే? కనుకనే, వారలట్టి బలవంతులుగను, నుత్సాహవంతులుగను నున్నవారు, వారలగుణములన్నిటికిని బ్రహ్మచర్యమే ముఖ్యకారణము. పురుషుని బలమును బుద్ధియు బ్రహ్మచర్యాధీనములు. అట్టి పురుషులు స్వార్థమును వదలి పరార్థముల సంపాదించెదరు. సద్బ్రహ్మచారి యనుపించుకొనువాడెన్నడును పరస్పరవిరోధంబుల బుట్టింపడు. విషయాశక్తిమాత్రమే, కలహమునకుఁ గారణమగుచున్నదని పండితులు వచించిరి. కావున బుద్ధియు బలము స్వార్థత్యాగము, అనునీరత్నత్రయమేదేశమున నుండునో, యటరాజ్యలక్ష్మి ప్రతిష్ఠితమై యుండును. యూరపుదేశీయుల యందున్న మహాగుణములన్నియు బ్రహ్మచర్యమువలననే గలిగినవి. దీనిమూలంబుననే యఖండరాజ్యలక్ష్మి వారల హస్తగతమైనది, సర్వసిద్ధులకును బ్రహ్మచర్యమే నిదానమని పండితులచే నిర్ధారణచేయబడినది. స్వార్థసంపాదనకొరకు ఋషీశ్వరులచే బ్రహ్మచర్యమాశ్రయింపఁబడినది. వేలకొలంది సంవత్సరములు తపస్సులను జపించియు బ్రహ్మచర్యము వినష్టమైనచో ఫలప్రదమగుట లేదు. బలవంతులగు మహారాజుల శక్తిసముదయము సమూలనాశనమైయుండెను. విద్యార్థి చతురమతి యయ్యును బ్రహ్మచర్యము లేక పోవుటచే సాఫల్యమును బొందుట లేదు. ప్రత్యేకమొక కార్యమును సాధింపుదమన్న బ్రహ్మచర్యము నపేక్షించవలెను. కార్యసాధనముకొఱకు బుద్ధిబలములు రెండును సహకారులు. అవి బ్రహ్మచర్యము లేనిదే, సిద్ధింపవు. సర్వోపకారకమైనదొక్క బ్రహ్మచర్యము దక్క వేఱొకటి లేదు. శుష్కాన్నము బ్రహ్మచారిశరీరమునకెట్టిశక్తి నిచ్చుచున్నదో? కామియగు పురుషునకు మృష్టాన్నముకూడ నట్టిశక్తి నిచ్చుటలేదు. దీనివిలువ ప్రాచీనులకు బాగుగాఁ దెలియును. అక్కారణంబున వారు గృహస్థాశ్రమమును స్వీకరించియు బ్రహ్మచర్యము నాచరించుచుండెడివారు. పుత్రలాభార్థము ఋతుకాలంబునమాత్రమే ధర్మపత్నుల



గూడుచుండెడి వారగుటచే గృహస్థులయ్యును బ్రహ్మచారులని చెప్పబడుచుండెడివారు. స్వప్నమునందయినను పరస్త్రీలను ప్రేమించి యెఱుగరు.—లవుండొకనాఁడు తన సౌధంబున నిద్రించియుండగా, స్వప్నమున నొక యంగనామణి తన చెంగటనిలిచి యుండుటను గాంచి భయాకుల చిత్తుండై తత్తఱపడుచుండ, నాసుందరి దీనయై యిట్లనియె; ఓలవ? నేనయోధ్యా నగరమున, రామభద్రుని విరహముచే దుఃఖాక్రాంతనై యున్నదాన. నీవు నన్నుచిత రీతినిఁ బాలింపవలయును, అను నొక యితిహాసము కలదు. స్వప్నమునందును కూడ నెవరిట్లు తమ బ్రహ్మచర్యమును గాపాడుకొనుచుండిరో? వారల కెప్పుడును ధర్మమును, యశమును, బలమును సముచితములై యుండును.

మానవుడు బుద్ధిబలంబుల నందుటకు దేనియనుగ్రహమావశ్యకమై యున్నదో, సంసారదుఃఖనదిని సుగమంబుగ దాటుటకేదినావయో, రాజ్యవైభవముల ననుభవించుటకెద్దానిప్రభావము మూలకారణంబో, వినుడు, వినుడు,, స్వర్గమునైనను ముక్తినైనను బొందుటకేదిమార్గదర్శియో, యట్టి సర్వసుఖాత్మకమగు బ్రహ్మచర్యము మనచే నెట్టి గతికిఁదేబడినది? ఎంతదురంతమొంతకష్టము? కనులశ్రుపూరితములై జగమంధకారబంధురమై జూపట్టుచున్నది. ఇట్లింకను నుపేక్షవహింతుమేని చైతన్య జ్ఞానములు లేని కొయ్యబొమ్మల చందంబున నుండునవస్థకుఁ బాల్పడుదుము. వీరసంచారమే లేని యవస్థయందు, బుద్ధి, బలసంపాదనమున కేర్పడిన యవస్థయందు, వివాహశృంఖలములచేఁ బాధింపఁబడుచున్నాము. సాంసారిక విచారము లన్ననేవియో, యెఱుంగని యవస్థయందు, గృహస్థసంబంధమగుఁ జింతలచేఁ జిత్తమును వ్యాకుల పెట్టుచున్నాము. విద్యా సంపాదన సమయము, గృహస్థచింతచేఁ గలుషీకృతము చేయబడుచున్నది. వికసనోన్ముఖంబగుశక్తిసముచ్చయము కార్యములయందు విలీనమగుచున్నది. విద్యాబ

లసంపాదనమున కేర్పడిన కాలము, నిట్టి సంకటంబుల పాలుచేసినమా
నవులు బలాదివిభవంబుల గాంచుటెట్లు? అయ్యో యెంతదుఃఖకరమ
గుయవస్థ,, మన మఖండబ్రహ్మచారులగు మహర్షిసంతతిలోని వార
ము. వారలచే బ్రహ్మచర్య తత్వము కరతలామలకముగాఁ జేయబడి
ప్రసాదింపఁబడినది. దాని నొక్కమారు మనసా స్మరించితిమేని స
ర్వాంగములును నుప్పొంగక మానవు.

ఆర్యులారా? బ్రహ్మచర్యమునకు మనవార లేర్పరచినఁ గట్టు
దిట్టము లభేద్యములయి యున్నవి. ప్రత్యేకముగా బ్రహ్మచర్య ధర్మ
మునుఁ బాలించుటకై యొక్క యాశ్రమమును నెలకొల్పియందు
బ్రహ్మచారులకు సకల విద్యలను గఱపుచు గురువులు వార్లను సర్వ
విధముల గాపాడుచుండెడి వారు. ఉపనయనమయిన వెంటనే తలిదం
డ్రుల వలన భిక్షగైకొని వారల వలన దీవనలుగాంచి తండ్రితోఁగూడ
గురుకులాశ్రమమునుఁ జేరి తండ్రిచే గురువులకు నర్పింపఁబడి బ్రహ్మ
చారులతోఁ గూడ విద్యాభ్యాసమునకుఁ బూనుకొనుట యాకాలపు
వారి యాచారము. బ్రహ్మచారులు గురువుల యొక్క యాజ్ఞను శిరం
బున ధరించుచు వారు చెప్పెడిదెల్లను పరమభక్తితోఁ జేయుచు వారి
వలన దత్వార్థముల నెల్లను గ్రహించి సకలవిద్యల యందును తీర్ణులై
యీశ్వరతత్వమును దెలియఁ దపంబును జేయుచుండెడి వారలు. మఱి
యు, వివాహమునందుగోరికయుండెనేని, యిరువది వత్సరముల వఱకు
ను బ్రహ్మచర్యపాలన మొనరించి వీర్యరక్షయును విద్యాప్రాప్తియును
గాంచి గురువాజ్ఞంబడసి తలిదండ్రుల కడకేగి వారి యనుమతిచే కులగు
ణవయోరూపలావణ్య యగు కన్యను నుద్వాహమాడి పిమ్మట గృహ
స్థధర్మమును నెఱపుచుండెడు వారు. అప్పటి గురు కులాశ్రమము లిప్ప
టిసర్వకలాశాలల వంటివి. అందుండు గురువులు పరమస్వాతంత్ర్య
బుద్ధిగల వారలు. కేవలము పరచింత నమే ప్రధానముగాఁ జేసికొని



యాముష్మికఫలార్థులై నిష్కల్మషహృదయములతో శిష్యులకు విద్య
లు గఱపుచుండెడి వారలు. శిష్యులు కూడనట్టి భావముతోడనే నుం
డెడి వారలు. వారి ధర్మములలో నాయుఃపాలనము ప్రధానధర్మము.
ధర్మసాధనమునకు శరీరము ముఖ్యసాధనమని వారు పూర్ణముగా దె
లిసికొనినవారు. ఆరోగ్యమునకు భంగకరమగు నాహారాచారచేష్టల
నెవ్వడును జేయకూడదు. ఎవడిట్టి నియమమును వ్యతిరేకించునో, వా
డు శిష్యత్వమున కర్హుడు కాక నిందింపఁబడు చుండెడువాడు. వారల
కు నేర్పు విద్యకూడ నారోగ్య ప్రదమై యుండెడిది. ధర్మార్థసుఖసా
ధనముల కొఱకు నాయువే ప్రధానమైనదగుటచే నట్టి యాయువును
రోగముల బారిపడకుండ గాపాడుకొను మార్గముల ననుసరించుచుం
డెడివార్లు—అవి యెవ్వియన, గురువులతోఁ గూడ శిష్యులగు బ్రహ్మ
చారులు బ్రాహ్మముహూర్తమున లేవవలయును. బ్రాహ్మముహూ
ర్తమనగా, జ్ఞానమునుఁ బ్రసాదించెడి ముహూర్తమని యర్థము
స్వస్థుడగు పురుషుడు (అనగా నిరోగియగు వాడు) తన యాయువును
సంరక్షించు కొను నిమిత్తము బ్రాహ్మ ముహూర్తమందు లేవ వల
యుననునది వారి యుత్తమవిధులలో నిది యొకటి. అట్టి ముహూర్తము
తెల్లవారు జామున నాలుగు గడియలరాత్రి యున్నదనగా వచ్చును.
అది బహుశాంతమయిన సమయము. అప్పుడు శిష్యులగు బ్రహ్మచా
రులాయుఃపాలనమునకై లేవ వలయును. అది, పగటి సంబంధమగు
తీక్ష్ణనుగాని, రాత్రిసంబంధమగు స్తబ్ధతనుగాని కలిగియుండక మేలుకాం
చియుండిన మానవుల మానసములకుఁ బ్రసన్నతను గలుగజేసి విని
ర్మలానందమును గలుగజేయు సమయము. రాత్రి నిద్దురయందు గ
తదిన సంబంధములగు తాపత్రయముల మఱచిన వారలగుటచేతను,
రాబోవు పగటిసంబంధములగు యాతనలింకను దరికిఁ జేఱకుండుటచేత
ను, తానప్పుడే ప్రబోధింపఁబడి ప్రశాంతమగు ప్రపంచమును జూచి

నవాడగుటచేతను వాని మనస్సప్పుడద్దము వలె స్వచ్ఛమై చూచెడి భగవత్సృష్టి వైచిత్ర్యముల నెల్లఁ దనయందుఁ బ్రతిఫలింపఁ జేసికొని నిర్మలాంతరంగుడై యుండును. అప్పుడు చదివెడిచదువు గానిచేయువ్యాసంగము కాని మనస్సుచేగ్రహింపఁబడి స్థిరముగ నిలిచియుండును. అప్పుడింకను పాపచింతల కవకాశముండదు. అది భగవంతుడు మానవుల స్వాస్థ్యవృత్తుల గాపాడుటకయి దయచేసిన పవిత్రసమయము. అట్టిజ్ఞానమునుఁ బ్రసాదించెడి ముహూర్తమున గురువులతోఁ గూడ విద్యార్థులు లేచి శరీరచింతను నిర్వర్తించుకొని కొంతకాలము విద్యావ్యాసంగమును జేసి పిమ్మట శౌచవిధిని నెఱవేర్చుకొనవలెను. శౌచవిధి యనగా, మూత్రపురీషాదులను బైటకు బోఁజేయవలయును. ఈవిధిని సకాలమునందు నిర్వర్తించుకొనక యేకార్యమునుఁ జేయకూడదు. ఇట్లని ప్రవృత్తిలేనిదే బలాత్కారముగా మలమూత్రాదులను బయిటకు బోవ యత్నింపకూడదు. వేగరోధమును, వేగోదీరణమును గూడ ననారోగ్యమునకుఁ గారణములు. శౌచవిధియయిన పిదప దంతధావనమును జేయవలయును. దానికి వగరు గలిగినట్టియు, చేదుగానుండునట్టియు, పాలుగలుగునట్టియు, పుల్లలు ప్రశస్తములు, అట్టియారోగ్యప్రదములగు పుల్లలు మనకిప్పుడెన్నియో దొఱకుచుండగాఁ గొందఱు మహాశయులన్య దేశములనుండి ప్రత్యేకముగానే రసమును లేసి వెంట్రికలచేఁ దయారుచేయబడిన కుంచెలతోఁ బలు దోముకొనుచున్నారు. పిమ్మట జరాశ్రమవాతహరమగునభ్యంగ మాచరింపవలెను. తదనంతరము వ్యాయామమును జేసి, శరీరమునకు నలుగు బెట్టుకొనవలెను. దీనివలన చర్మమునకుఁ బ్రసాదము గలుగును. అంగములకు స్థిరత్వమబ్బును. తమవాత నదీతటంబుల కేగి యవగాహన స్నానమాచరించి తప్పక సంధ్యావందనమును జేయవలయును. ఈ విధులన్నియు సూర్యోదయమునకుఁ బూర్వమే ముగింపవలయును. సూర్యోదయ



మైన వెనుక పదిగడియల ప్రొద్దెక్కు వఱకు విద్యాపఠనమును జేయవలెను. పిమ్మట హితమగు మితాహారమును దీసికొని, విశ్రాంతినంది కొంచెము చల్లపడిన తోడనే మరల విద్యాపఠనమునకు దొఱకొనవలెను. ఇప్పటి పాఠశాలలయందు నేర్పువిద్యవలె నక్కఱములయిన రాని పిల్లలకు మితిమీరినమనఃపరిశ్రమను గలుగఁజేయు బహువిషయంబులచే నాయుఃక్షీణమును జేయక, యవయవములు దృఢత్వము నందువఱకును మనఃపరిశ్రమనీయక, వర్ణపద్ధతి నవలంబించెడి వారు. అనంతరము బుద్ధిసంబంధమగు కావ్యములు, శాస్త్రములు మొదలగు నవి నేర్పుచుండెడి వారు. దాన విద్యార్థి యారోగ్యము చెడక దృఢతరాంగుడై యుండెడి వాడు. విద్యాపఠనకాలము కూడ దేశీయశీతోష్ణస్థితుల ననుసరించి యేర్పాటుచేసినారు. ఇప్పుడట్లు కాక సూర్యుడుగ్రరూపత్వమునకు బూను పదిగంటలకు విద్యాపఠన మారంభించి కొంచెము శాంతుడైన తోడనే నాలుగుగంటలకు విరమించుచుందురు. దేశమా యుష్ణదేశము. కాలమా? యుష్ణకాలము, చదువా? యగ్నిసదృశమైనది. అట్టి స్థితిలో నిప్పటి విద్యార్థియారోగ్యము నెట్లు కాపాడుకొనగలుగును? అప్పటి విద్యార్థులందరును బ్రహ్మచారులే? ఇప్పటి విద్యార్థులకు 16 వ యేటనే పిల్లలుందురు, బ్రహ్మచారి, నేలపైఁ బరుండవలయును; సంసారసంబంధ మాతని కేమియు నుండకూడదు. స్త్రీలువారికంటఁ బడకూడదు. నిర్విచారుడై యుండవలెను. భగవచ్చింతనయే గాని పాపచింతన నెన్నడును జేయకూడదు. సుఖము ధర్మాయత్తము గాన విద్యార్థిధర్మపరుడై యుండవలెను. ఎప్పుడును కళ్యాణమతియై యుండవలయును. పిపీలికాదులను గూడఁ దనవలెనే భావించుకొనవలెను. దయయే ప్రధానముగాగల వాడైయుండవలెను. అనృతమాడకూడదు. ప్రియమునే బలుకుచుండవలెను. గురువును దైవసమునిగా భావించుకొనవలెను. గురుకులాశ్రమమునబ్రహ్మచారి తప్పకయీధర్మ

ములనెల్ల నెఱవేర్చుచుండవలెను. గురుకులాశ్రమములు ప్రత్యేకము జనరాహిత్యమగు ప్రదేశముల నిర్మింపఁబడి యుండెడివి. ఇప్పటి కలాశాలలు గ్రామమధ్యమందె కలవు. స్త్రీలకుఁ గూడ కొనికలాశాలయందు విద్యార్థికలిసి చదువుకొనుచున్నాఁడు. అట్టి స్థితిలో వాని బ్రహ్మచర్యమెట్లు కాపాడఁబడును. రాత్రింబవలులు స్త్రీలతో నింట కలసిమెలసియుండును. అట్టిస్థితిలో వాని బ్రహ్మచర్యమెట్లు కాపాడబడును? నాలుగింగ్లీషుముక్కలు రాగనే పెండ్లికిఁ బేరము లాడుచుందురు. అట్టిస్థితిలో వాని బ్రహ్మచర్యమెట్లు రక్షింపబడును? వేడికి వెన్న గఱగినట్టులు వాని వీర్యమంతయును నీరై నీరమునగలుపును. అట్టియెడ వానిబ్రతుకు దీర్ఘమగుటెట్లు? ఆహా! విద్యార్థులారా? విద్యార్థులతలిదండ్రులారా? పైన వివరించిన గురుకులాశ్రమ ధర్మంబులదలంపుఁడు? ఉపనయనముచేయగనె నీకొడుకులు బ్రహ్మచారులని దలంపకుఁడు. బ్రహ్మజ్ఞానము లేని కొడుకు, శారీరకమానసిక బలంబులగోలుపోయిన కొడుకు, మిమ్ములపున్నామనరకంబుల నుండి మఱలింపఁగలుగునా? విద్యార్థులారా? మీతలిదండ్రుల ముద్దుముచ్చటలకై మీబ్రహ్మచర్యమును మంటగలపకుఁడు. యథార్థబ్రహ్మచారులు కండు. ఆత్మదేశతరుణోపాయముబ్రహ్మచర్యమని నమ్ముఁడు. ఇప్పుడు మనదేశస్థితిని విలోకించితిమేని నవ్వులాటగనుబొమ్మలాటగనుగానుపించుచున్నది. నేఁడొకనికిబిడ్డపుట్టగనే రేపటినుండియే వానితలిదండ్రులు వాని వివాహమునుగూర్చి యోచించుచుందురు. రోదనధ్వనిననుకరించి స్తన్యమిచ్చినగానిఁ దెలియనంతటి యజ్ఞానదశయందు ప్రపంచజ్ఞానమేమియులేక మంచమునఁ బొర్లాడుపసికూనలకు వివాహవిధి నెఱుపుచున్నారు. హా? ఈశ్వరా? ఎంతకష్టమెంతద్రోహము? వీర్యవంతుఁడగు పురుషుఁడెవ్వఁడును, నిట్టివివాహవిధిని నిందింపకమానఁడు. పండ్రెండు, పదమూఁడువత్సరములలో వీర్యసంచారమే లేకుండును! అట్టివయస్సుననే గర్భాధానవిధిని నడుపుచున్నారు. ఎంతటివిరుద్ధసం



ధానము ? ద్వాదశవయస్కయగు స్త్రీయును, షోడశవయస్కుండగు బురుషుఁడును, మాతాపితృపదమును నందుచున్నారు. అట్టివయస్సున వీర్యసంచారమే లేకయుండును గదా ? గర్భమెట్లు గలుగునని శంకింపవచ్చును. పుష్పముకుళస్థంబగు గంధము, పరిస్ఫుటంబుగాక కాలాంతరమునవివృతపత్రకేసరములచే నెట్లువ్యక్తమగుచున్నదో యట్టులేఁ బురుషునియందుఁగూడ బాల్యంబున వీర్యముపరిస్ఫుటంబు గాక కాలాంతరమున పరిపక్వమునకు వచ్చుచున్నది. పరిపక్వమునకు రాని పచ్చిమామిడికాయనుండి రసమును గ్రహించునట్లే, పరిపక్వమునకు రానిబాలురయందలి వీర్యముకూడ గ్రహింపబడుచున్నది. దానస్వస్వరూపమునకే ముప్పువాటిల్లు చున్నది. మరియు, రాత్రింబవళ్ళు, కుసాంగత్యము వలనను, పగలంతయు విషయప్రసక్తి గలిగియుండుటయు, ప్రతిదినంబును స్త్రీసంభాషణచేతను, తత్సంయోగము వలనను, శరీరమున నొకవిధమగు వేడిబయలు వెడలును. దాని ప్రభావముచే మామిడిచెట్టు నుండి ఘాట్పు ఎండకువాడి పచ్చబడి నేలరాలిన జీడికాయవలె వీర్యము బాలురనుండి స్రవించుచున్నది. అగ్నిసంయోగముచేతను కొన్నిఫలములు శీఘ్రపాకమును బొంది సారమెట్లు బలాత్కారముగ గ్రహింపబడు చున్నదో; యటులే స్త్రీసంయోగంబున పక్వమునకు రాని వీర్యముపక్వమువలె నగుచు స్వస్థానమునుండి స్రవించుచున్నది. ఇక దీనిఫలమును విమర్శింతుమేని సుదారుణము. అసలుగర్భము గలుగుటయే దుర్ఘటము. ఒకవేళ గర్భోత్పత్తియైనను, ప్రసవమగుటయే దుర్ఘటమగా నున్నది, ఎట్టులోఁ బ్రసవమైనను శిశువుజీవించుటఱిది. జీవించినను, ఆజన్మదుర్బలుఁడై, నిర్వీర్యుఁడై, పలురోగములు పీడింపఁ జెప్పరాని దుఃఖమనుభవించు చున్నాఁడు. ఈదుర్దశయంతయునట్టియకాలవివాహాదుల వలన బుట్టుచున్నది. దీనిచేబ్రహ్మచర్యము మంటగలియు చున్నది. ఇరువదివత్సరముల వరకును బ్రహ్మచర్యమున

నిలిచియున్న యువకునిముఖమును. పదునారవసంవత్సరముననే బిడ్డను గన్నమానవుని ముఖమును, బిలకించి చూతము. నిగనిగలాడుచు బలిసియున్నక పోలపాలిగోచరించును. ఇట, శుష్కదారుఫలకము వలె స్నిగ్ధత్వశూన్యమై సొట్టలుపడియోజశ్శూన్యమైన కపోలము చూపట్టును. అట, చంచలములై పరిస్ఫుటములై చకచకాయమానములై సౌందర్యశోభావహములై బిలిచిన నో యని బలుకరించుచున్నట్లుండు నయనయుగ్మము గోచరించును, ఇట దీనములై గుంటలువడి, శోభావిహీనములై యేడ్పున కెదురుచూచుచున్నవా? యనునట్లుండు కనుగవచూపట్టును. దానికంతకును బ్రహ్మచర్యమాహాత్మ్యమే గదా? కారణము. దీనికంతకును బ్రహ్మచర్య సేవారాహిత్యమే గదా? ముఖ్యహేతువు? దరిద్రుడు దుర్భిక్షమున దీనమూర్తియై పరిభ్రమించు చందంబున బ్రహ్మచారులును, అకాలవివాహితలును, సుభిక్షమున కూడ దీనమూర్తులయిపరిభ్రమించు చున్నారు.

ఆర్యులారా? ప్రపంచమున గలవస్తుజాలమెల్లను నేదో యొక వీర్యమును గలిగియే యుండెను. వీర్యవంతము గాని పదార్థమే కర్మచేయుటకును సమర్థమైనది కాదు. శ్లో॥ శుక్రాయత్తంబలంపుంసాం, బలాయత్తంహిజీవితం॥ అనగా, మానవజీవితమంతయును బలాయత్తమైయున్నది. అట్టి బలము శుక్రమున కధీనము. కావునఁ బ్రపంచమున మానవుడు జీవితయాత్రను గడపునపుడు బలసంపద యావశ్యకమైయున్నది. ఇట్టి బలమును బ్రసాదించున దొక్క వీర్యముదక్క వేఱొకటి లేదు. అట్టివీర్యము బ్రహ్మచర్యపాలనమున గాని లభ్యముకాదు. శరీరనగరాధిపతియైన జీవునిశత్రువుల బారిపడకుండ కాపాడు విషయమున బ్రహ్మచర్యము బ్రహ్మాస్త్రము వంటిది. దురవగాహములగు మహాశాస్త్రముల సాధించుటకు బ్రహ్మచర్యము ప్రధానాచార్యుడు. తల్లియావనవనంబును భేదింపకుతార హూపులముకాకుండుమేని, తల్లికడుపు జె



రపబుట్టుటయే ప్రధానము కాకుండునేని, బ్రహ్మచర్యము నారాధించి మాతను వీరమాతనుగాఁ జేయుడు. భారతసామ్రాజ్యమును సుస్థిరసామ్రాజ్యముగా జేయతలంపుగలిగెనేని బ్రహ్మచర్యమునాశ్రయించి బంధములనుండి విముక్తినిఁగాంచుడు. భారతరాజ్యలక్ష్మినివశవర్తినిగా జేసికొను తలంపుండెనేని బ్రహ్మచర్య తపస్సమాధింజరించి వాంఛితముల బడయుడు. ప్రపంచమునందంతటను భారతీయశక్తి సంపదనువెలకొల్పవలెనను గోరికయుండెనేని యఖండబ్రహ్మచర్యవ్రత దీక్షంబూనుడు. ఆర్థిక రాచకీయ సంపదలకు బ్రహ్మచర్యమే మూలము. బ్రహ్మచర్యమే ముక్తికిసాధనము. బ్రహ్మచర్యమే, పరమావధి. బ్రహ్మచర్యమే? బ్రహ్మోపదేశము. సదాచారముల దొలగించుటకు బ్రహ్మచర్యము ప్రధానసాధనము, వేయేల? భారతదేశసంరక్షణమునకు బ్రహ్మచర్యమభేద్యమగు పెద్దకోట. ఆవిభక్తఘనగాత్రత్వమా, విశాలదీర్ఘలోచనద్వయమా,వదనసౌందర్య శ్రీయా తేజమాగంభీరమాధైర్యమావ్యక్తి, యాహా? బ్రహ్మచారి యందెట్లు పరిస్ఫుటములగు చున్నవో చూడుడు? ఎంతయానంద మెంతయానందము. లెండు? లెండు? ధైర్యమూనుడు? కచ్చలబిగింపుడు. బ్రహ్మచారులు కండు. బ్రహ్మతేజమునుగాంచుడు. ఆత్మనుగాపాడుకొనుడు? పరులనుద్ధరింపుడు? దేశసేవ జేయుడు? భారతజననినిస్మరింపుడు? మోక్షమును గాంచుడు? ఆర్యప్రభనుగాపాడుడు? భారతీయులసదృశ్యవీర్యసంపన్నులనెడి కీర్తినికాపాడుడు? ఉపేక్షింతురేనిసకలరోగసమాశ్రయినియైభారతభూమి, యొక పెద్ద శ్మశానవాటికయగును,, మేలుకొనుడు? కాపాడుకొనుడు? బ్రహ్మచర్యము? బ్రహ్మచర్యము? ఉత్తిష్ఠ, జాగ్రత, నిబోధత॥ నమోబ్రహ్మణె, నమో అస్త్వగ్నయే, నమఃపృథివ్యై,నమ ఓషధీభ్యః, నమోవాచే నమోవాచస్పతయే, నమో విష్ణవే బృహతే కరోమి॥

ఓం శాంతిశ్శాంతిశ్శాంతిః॥

ఆయుర్వేద భూషణ, పండిత, పీ. వాసుదేవశాస్త్రి.

ఏ—యమ్—ఏ—సి.

కాకినాడ.